చామంతి నవ్వింది— అందంగా, గర్వంగా కాదు, పేలవంగా జాలిగా నవ్వింది.

శంకరంగారి కళ్ళింతింతయ్యాయి.

"ఆడపిల్ల సిగ్గు విడిచి నోరు తెరిచి ఇలా అడుగుతుందేమో అని ఆశ్చర్య పోకండి, మామయ్యా! అసహ్యించుకో వద్దు. చివరకు దారేపోయే దానయ్య కానీ, కష్టపడి పని చేసుకునే కూలివాడు కానీ కట్టుకున్నందుకు సిద్ధంగా ఉన్నాను, మామయ్యా!" గొంతు బొంగురు పోగా రెప్పలు రెపరెపలాడిస్తూ తల దించుకుంది చామంతి. కనుకొలకుల్లో నిలిచిన కన్నీటిబొట్లు కిందికి జారిపోయాయి.

తెల్లబోతూ అడిగారు శంకరంగారు: "ఏమైందమ్మా? ఇంట్లో ఎవ్వరైనా నొప్పించారా?"

"ఛ! ఛ! అదేం లేదు, మామయ్యా!" చామంతి కంగారుగా తల ఎత్తింది.

"పార్వతీ! పార్వతీ!" బిగ్గరగా పిలిచారు. "అత్తయ్య నెందుకు పిలుస్తారు?" వారించే చామంతిని పట్టనట్లే, "పార్వతీ! పార్వతీ!" అని అరిచా రాయన.

"ఆఁ, వస్తున్నానండీ!" అదిరి పడుతూ వచ్చింది పార్వతమ్మ. "ఏమండీ! ఏమయింది?"

"అదే నీవు చెప్పాలి. నువ్వు అమ్మాయిని ఏమైనా అన్నావా?"

"నేనా?!" బిత్తరపోతూ చామంతి కేసి చూసిం దామె. "లేదే!"

"మరి దేని కలా మాట్లాడు తుంది?"

"ఏమంటుంది?"

"తొందర్లో తనకి పెళ్ళి చేసెయ్యాలిట! ఎవడో దారే పోయే దానయ్య కానీ, కాయకష్టం చేసుకునే కూలివాడు కానీ తన కిష్టమేనట! వివాహం మాత్రం వేగంగా జరగాలంటుంది."

తనపై నిలిచిన విస్మిత విస్ఫారిత నేత్రాలకు సమాధానంగా నిర్లిప్తంగా నవ్వింది చామంతి. "ఆడపిల్ల బిడియం వదిలిందని, బరి తెగించిందని విస్తుపోతున్నావా, అత్తయ్యా? సిగ్గు విడిచి అడగవలసిన సమయ మాసన్నమైంది. ఆత్మీయులకు ఆత్మ నివేదన చేసుకోవడంతో అభిమాన పడవలసిన పని లేదుగా?"

"ఇప్పుడంత ముంచుకు పోయే పరిస్థితులు ఏమున్నాయమ్మా?"

"పరిస్థితి విషమించక ముందే తెలివొంది జాగ్రత్త పడాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకొని ఏం ప్రయోజనం? నీ వంటి దేవత కోటికి ఒకతె ఉంటుందంటే అతిశయోక్తి అనిపించ గలదేమో గాని, అది సత్యం! మామయ్య కభిమానం ఉంటుందంటే ఆయన రక్త సంబంధం చెల్లెలూ, మేనకోడలూ! నీ ఆత్మీయత కర్థం ఏం చెప్పుకోవాలి? కన్నతల్లికూడా ఇంత అనురాగం పంచదే! మీ మంచిని వాడుకుంటూ ఎన్నాళ్ళని మీకు బరువుగా ఉండగలను, అత్తయ్యా? ఎదిగిన ఆడపిల్ల వాసంతి ఉండనే ఉంది గుండెల మీద కుంపటిలా! మరో పెద్ద సమస్యగా మీకు నేను పరిణమించాను. పైగా గంపెడు సంసారం! ఆకాశాన్నంటే ఈ ధరలలో మీ సంసారం కాక మరో ఇద్దరిని మోయగలగడం ఈ నాటి గుమాస్తా గిరితో సాధ్యమా?"

"ఏమని నొప్పించావేం?" శంకరం గారు భార్యపై కళ్ళెర్రజేస్తూ అన్నారు.

"అత్తయ్యపై ఆగ్రహించకండి, మామయ్యా! ఆమె అపరాధం ఏమీ లేదు. దేనికిలా మాట్లాడుతున్నా నంటారా? పూర్వపు చామంతి నింగిని విహరించేది. ఆమెకు ధరణి మీది కష్టసుఖాలు, బాదరబందీలూ, మనుష్యుల వారి మనసులూ ఏమీ తెలిసేవి కావు. అయితే, విధి ఆవిడను నింగినుండి నేలకు తోసి ఆవిడ అహంకారాన్ని అణిగించి కనువిప్పు కలుగ జేసింది, మామయ్యా! అంతే తప్ప వేరు కారణం లేదు."

"లేదంటావేం? వాసంతి మూలంగా కదా నీ మన సిలా పాడైపోయింది?" పార్వతమ్మ అందుకుంది.

చామంతి తెల్లబోయింది. "ఇందులో వాసంతి తప్పేముంది?"

ఆమె భర్త కేసి తిరిగింది. "ఏమండీ! ఉదయం ఏం జరిగిందో తెలుసా? వంట పనితో సతమతమౌతూ కింద పారాడి ఏడ్చే బాబుని, 'లేవదీయ రాదుటే?' అని వాసంతిపై విసుక్కున్నా. ఆ సమయంలో అది బట్టలు ఉతికి ఆర వేస్తోంది. ఆ మాట మరిచా! ఇక అది ఎన్ని చదివిందో చామంతి నడగండి, చెపుతుంది. దాన్ని నేను తల్లిలా చూడ్డం లేదుట! వయసుకి మించిన పనులన్నీ దాని నెత్తిన రుద్ది రాచి రంపాన పెడు తున్నానుట! తోటి ఈడువారిలా తనకు సరదాలూ, సంతోషాలూ లేవుట! ఇలా ఒక్కటి కాదు."

"ఇది వరకే నీకు చెప్పాను. 'చిన్న పిల్ల అది. మరీ రాపెయ్యక సాధ్యమైనంతవరకూ పనులు నీవే చూసుకో' మని." అతని మాటలు పూర్తికానిదే ఆమె అందుకుంది: "నాకు తెలుసు— మీరు దాన్ని వెనకేసుకొస్తూ నన్నే మందలిస్తారని. పలుగురు పిల్లలున్న ఈ ఇంట్లో ఆ ఈడుపిల్ల ఆ మాత్రం సహాయం లేక నాకు పని ఎలా తెములు తుంది, చెప్పండి? మీకు పుణ్యముం టుందిగానీ, దానికి కొమ్ము కాయ్యకండి. ఆఖరితో ఏమందో విన్నారా? అంతా ఖాళీగా కూర్చున్నా కిక్కురు మనరుట! పనిచేస్తున్నా గాని దాన్నే సాధిస్తానుట! దాని అక్కనంతా చామంతి నేమీ అనదని. ఆ సమయాని కా పిల్ల పూలమాల అల్లుకుంటూంది. అయినా, వాడు చామంతి దగ్గరకు పోడుగా వసుంధ యుంచాలన్నా!"

ఆ మాటతో రాకెట్‌లా బయటకు వచ్చింది వాసంతి. "ఏం, వదినా? నే నన్నది నిన్నా? లేదంటే, రాణీవా? ఆ పాటల్లో మునిగిన నా వ్యవహారం ఏమి? ఇదే, నాన్నా! అమ్మ తీరు. ఇప్పుడే కాదు, వదిన ఇక్కడుంటున్న ఈ ఎనిమిది నెలలుగా ఎప్పుడైనా ఆమె మనసుకు కష్టం కలిగించేలా ప్రవర్తించానేమో ఆమెనే అడిగి చూడండి." వాసంతి కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.


"నువ్వెంతో అపురూపంగా పెరిగా వంటూ నన్ను ఏ పనీ అంటనిచ్చేది వాసంతి. ప్రవర్తనలో ఏ కాస్త మనసు నొప్పనివ్వదే! ఈ ఇంట్లో ఇంత నిశ్చింతగా, సుఖంగా ఉండగలుగుతున్నా నంటే చాలా వరకూ దాని అభిమానం, స్నేహమే కారణం. ఇంకా నన్నెవరో ఏదో అన్నారనే మీ అనుమానం సమసిపోలేదా, మామయ్యా! హృదయపూర్వకంగా నన్నర్థం చేసుకోరేం?" చామంతి కన్నుల్లో బాధ తొంగి చూస్తోంది.

"ఏ రీతిగా అర్థం చేసుకోవాలి, చెప్పమ్మా? ఈ ఇంట్లో నీవు నివసించ లేని పరిస్థితి ఏర్పడితేగా నీ కా ఆలోచన కలిగేది?"

"ఈ ఇంట కాలిడిన మొదలుగా మీ కష్టసుఖాలు చవిచూస్తూ కూడా దూరంగా, బాధపడకుండా ఎలా ఉండ గలను, మామయ్యా?"

"పిచ్చిపిల్లా! నీ కెందుకమ్మా ఈ బాధలూ, బాదర బందీలూ! ఆనందంగా పెరగవలసిన నీకీ ఆలోచనలు దేనికి? ఆ పెద్ద పెద్ద సమస్య లేవో పెద్దలు చూసుకుంటారు" అంది పార్వతమ్మ.

"చామంతి! నాకు నువ్వొకటే, వాసంతి ఒకటే కాదు. చూస్తూ చూస్తూ






- అరుణా జనార్దన్

మనుషులూ—వాళ్ళ ఆహార, విహారాదులూ అసహ్యమనిపించి, కొన్నాళ్ళు అంటకుండా అలా దూరంగా ఉండిపోయింది. కాని, ఎంత కాలం సాధ్యం? కొన్నాళ్ళ కి దిగిరాక తప్పలేదు. కొత్తలో కాస్త గిరబోయినా, రాను రాను పరిస్థితి అర్థం చేసుకోగలిగిన చామంతి జీవితంతో రాజీ పడసాగింది. పోను పోను ఆమెలో అంతు లేని ఆవేదన బయలుదేరి సుకుమార హృదయం మథనంతో కన్నీటిసాగరంగా మార సాగింది. ఆ వేదనే ఆమె నిర్ణయం. ఏ విధంగా ఆమె జీవితం మలుపు తిరగ నుందో?

• • •

శ్రావణ మంగళవార మది. పేరం టాళ్ళంతా జనగల మాటలతో బయలు దేరారు. సీతాకోకచిలుకల్లా సింగారించు కున్న చిన్నారులు, వన్నె చిన్నెల వయారా లొలికించే వాల్జెడల వయ్యారి వనితలు, విండైన వన్ని పూవులూ పసుపూ పారాణీ పట్టుచీరలతో కళకళలాడే ముత్తయిదు వులు, వివిధ జాతులూ వాహినిలో సాగిపోతూన్నాయి. పట్టుచీరల గరగరలు, పలుచని చీరల రెపరెపలు, గుసగుల నవ్వులు, కలకల కబుర్లు, వీథంతా కోలాహలం! అందర్నీ అట్టే చూస్తూ అలాగే కిటికీ దగ్గర నిలుచుండిపోయింది చామంతి. వాసంతి ముస్తాబై బయటికి పోతూ, "వదినా! వస్తాను. ఫ్రెండ్సంతా ఎదురు చూస్తున్నారు. నువ్వూ వస్తే సరదాగా ఉండేది. బలవంతం వద్దంటు న్నావుగా? సరేలే" అని వెళ్ళిపోయింది.

చామంతికి బయటికి వెళ్ళాలని గాని, నలుగురితో సరదాగా తిరగాలని గానీ ఏ కోరికలూ పెరబూయవు. ఆమెకున్నదల్లా ఒకే ఒక్క కోర్కె. అదే వారని కోవెల గుడికి వెళ్ళి దైవానికి నివేదించు కుంటుంది. "పిల్లెనంత తొందర్లో మామయ్య కి నా భారం తీరేలా అనుగ్ర గ్రహించు, తండ్రీ!" ఆమె మొర దైవం విని ఉంటాడు.

శంకరంగారు పరుగుపంటి ఫడకతో వరానరి హాలులో ప్రవేశించారు. "అమ్మా చామంతీ! అమ్మడూ వాసంతీ! లక్ష్మీ, పార్వతీ! అంతా రండర్రా!"

వెనకే ఉన్న చామంతి నవ్వుతూ ముందుకు వచ్చింది. "ఏం, మామయ్యా! ఏమిటో సంతోషవార్తల్లే ఉందే!"

వెనుదిరుగుతూనే ఆయన విస్మ యంగా అడిగారు: "ఇక్కడే ఉన్నావా, తల్లీ! ఒంటరిగా ఈ చీకట్లో ఏం చేస్తూన్నట్లు? లైటు వేసుకోలేదేం? పీకేమధ్య వరధ్యానం ఎక్కువైపోతూం దమ్మా! మనసు పాడు చేసేసుకుంటు న్నావు."

చామంతి నవ్వుతూ మాట మార్చేసింది గారాముగా అంది: "చెప్పండి, మామయ్యా, సంతోషవార్తన్నారుగా!"

"సంతోషవార్తే నమ్మా! చక్కని శుభవార్త! నీ నోములు పండాయి, తల్లీ! దారేపోయే దానయ్య కాక రాజులాంటి వరుడు దొరికాడు. చక్కని సంబంధం కలిసి వచ్చింది. అంతా నీ అదృష్టం. అమ్మా! నీకు రవి తెలుసా?"

"ఏ రవి?"!

ఇంటిపేరూ వగైరాలు చెప్పా రాయన. అప్పటికీ అందమైన ఆమె మోములో ముడివడిన కనుబొమ్మలు విడివడలేదు. "తనకి నిన్ను బాగా తెలుసన్నాడే! అయినా, ఎప్పటి మాటో?నీకు గుర్తుండక పోవచ్చు. ముఖం చూస్తే అదే గుర్తొస్తుంది. ఇంతకీ రవి ఎవరని అడగవేం?"

"ఎవరూ?" అయోమయంగా ప్రశ్నించింది చామంతి.


"నా బాల్య స్నేహితుడూ, ప్రాణ మిత్రుడూ అయిన ప్రకాశరావు పెనల్లుడు. చిన్నతనం నుంచీ ఆ పిల్లాడిని నే నెరుగుదును. తండ్రి మరణించగా వాళ్ళు కున్న కొద్దిపాటి భూమీ చేతికి తీసుకుని తనే పెద్దదిక్కై వాళ్ళని ఆదుకున్నాడు ప్రకాశరావు. రవికి ఒక చెల్లెలుంది. మంచి కట్నమిచ్చి ఈ మధ్యనే కాస్త మంచి సంబంధమే చేశారు ఆ పిల్లకి. పిల్లాడంటే అతడిని మించిన బుద్ధిమంతులు ఈ ప్రపంచంలో లేరన్నది 'ఓ నా ఊహాలో! అతడు—'చామంతిని చిన్నతనం నుంచీ ఎరుగుదును. ఆమెకు వివాహం ఇంతవరకు స్థిరపడక పోతే అనుమ నేను పెళ్ళి చేసుకుంటాను'' అని స్వయంగా తను నా దగ్గర కొచ్చి చెప్పాడమ్మా. నాకు నోట మాట రాలేదు ఆనందంతో. తెల్లబోతూ ఎగాదిగా చూశాననుకో. మనిషి పొడగరి. మంచి స్ఫురద్రూపి. నీకు తగిన జోడీ. బి. ఎ. పాసయ్యాడు. బాంకు కాషియరుగా పని చేస్తూన్నాడు. ఉన్న ఒక్క చెల్లెలికీ పెళ్ళి చేసేశాడా? ముసలితల్లి తప్ప ఎవరూ లేరు. చిన్న పెంకుటిల్లు తప్ప ఆస్తి లేదు. నిన్ను వివాహం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాననేసరికి ఆనందానికి అవధి లేకుండా పోయిందనుకో, తల్లీ!"

చామంతి కాళ్ళు తేలిపోసాగాయి. ఆనందంతో అవాక్కయింది. చివరి కిలా అంది: "నిజమా, మామయ్యా?"

"ఇంకా వినమ్మా! వివాహం క్లుప్తంగా జరిగిపోవాలిట! కట్నం పైసా అవసరం లేదుట! 'కట్నం కోరడం లేదని తక్కువ సంబంధ మనుకోనేరు. చామంతి కుటుం బం లాగే మా సంసారం చితికిపోయింది. బ్రతికి చెడ్డవాళ్ళం. పరువు ప్రతిష్ఠలు కలిగిన కుటుంబం మాదని అంతా క్షుణ్ణంగా తెలిసిన మీకు వేరుగా చెప్ప నక్కర లేదనుకుంటాను. చామంతి చూడ గోరితే తప్ప పెళ్ళిచూపుల ప్రమేయమే లేదు. మామయ్యతో మాట్లాడి వెంటనే ముహూర్తం పెట్టించెయ్యండి. పెళ్ళి ఖర్చుకు డబ్బు మీ కవసరానికి అందక పోతే అప్పుగా నే నిస్తాను' అన్నాడు. 'ఎనిమిది నెలలుగా చామంతి ఈ ఊళ్ళో ఉంటూన్నా నాకు తెలియనే లేదమ్మా. పది రోజుల క్రితం గుర్తొచ్చి రావు అస్వస్థ్య పోయాను. తెలిసిన వారిని విచారించగా విస్తుపోయాను. ఇంతలో ఏం జరిగిందని చాలా బాధ పడ్డాను' అని చెప్పు కొచ్చాడు. నేనే ఇంతవరకూ ఎవరో, ఈ మధ్యలో ఎంతగా మారిపోయిని వెంటనే బాంకుకు వెళ్ళి ఆరా తీశాను. ఏమని చెప్పను అతని సుగుణాలు? సిగరెట్టు కాల్చడు. కాఫీ టీలు ఇంట్లో తప్ప బయట తీసుకోడు. పాన్ అలవాట్లు లేవు. అతిగా వాగడు. ఎవరి విషయా లలో జోక్యం చేసుకోడు. నిరాడంబరంగా ఎప్పుడూ చెరగని చిరునవ్వుతో పని చేస్తుంటాడు. మంచి స్వభావం కాబట్టి నలుగురితో కలుపుగోలుతనంగా, సరదాగా ఉంటాడు. అతనికి అందరిలో మంచి పేరుంది."

"మామయ్యా"! కలా, నిజమా అన్నట్టు చూసింది చామంతి. "అయ్యయ్యో! ఎంత పొరపాటు చేశాను, మామయ్యా! అటువంటి అతని ముహూర్తం పెట్టించుకు మరీ రాక పోయారా? ఆలస్యం చేస్తే జారిపోవచ్చుగా! ఆలస్యం అమృతం విషం! అన్నారు. ఈ లోగా వైరులు చేరి అతని మనసు కాస్తా విరిచెయ్యొచ్చు!"

శంకరంగారు నవ్వారు. "ఏమిటమ్మా నీ తొందర? పెళ్ళి చూపులవీ అక్కర్లా? ప్రకాశరావుతో మాట్లాడాలా? ఇంట్లో ఆలోచించుకోవాలా? అమ్మా, అత్తా వాళ్ళేరి?"




గాఢంగానే చామంతి గుండె జల్లు మంది. అవ్యక్త భయాందోళనలు! హింసకు ప్రారంభోత్సవమా? ఊహించ ఆయన అలాంటి వారు కారు. అతని పిలిపించడం గుర్తుకు రాగా నవ్వుకుంది చామంతి. అంతా పెరటివైపు ఉండటం చూసి దొంగచాటుగా గది కిటికీ నుంచి పెళ్ళి కొడుకును చూడబోయింది చామంతి. ఎవరో కనిపెట్టేశారు. వార్త వాసంతి దాకా చేరింది. నలుగురితో పెట్టి బావా [illegible] పడేసింది వాసంతి. సరాసరి రవితోనే వచ్చింది. "ఏం, వదినా! అన్నయ్యను చూడాలనుందని చిన్న మాట నా చెవిన వేసినా మూడో కంటికి తెలియకుండా మా అన్నయ్యని దరి చేర్చేదాన్నే! నలుగురి నోళ్ళలో పడితివి కదా! ఏం చేస్తావు పాపం! అన్నయ్యని పిలుచుకొచ్చాను. బాగా చూడు." రవిని లోపల పెట్టి తలుపులు బిగించింది. ఎప్పుడో ఊహించుకున్న హింస ఇప్పుడే! భయంతో బిగదీసుకుపోయిన చామంతి వెనుదిరిగి పోయింది. కాని, బలమైన కౌగిలిలో ఒదిగిపోక తప్పలేదు. రెండు జబ్బలూ గుచ్చిపట్టి కళ్ళలో కళ్ళు పెట్టి, "నన్ను [illegible]" అంటే ఏం చూస్తుంది? సిగ్గుతో! తల వాలిపోయింది. బయట "వినధా!!" తలుపులు తన్నారు. ఫక్కున నవ్వులు. బావా హడావిడి. చామంతిని వదిలి బయటకు వెళ్ళిపోయాడు రవి. వెనక వచ్చి అంతా చామంతిని తినేశారు [illegible]తో. వాసంతి సరేసరి.

[illegible]ంది. చామంతి గుండె జల్లుమంటోంది. ఆమెను అందంగా అలంకరించారు. చామంతులు జడనిండా అల్లారు. పౌడర్లతో మరింత అలరించారు ముత్తైదువలు. శోభాయమానంగా అలంకరించిన శోభనం గదిలో సిగ్గుల మొగ్గ చామంతిని వదిలి బయటి తలుపు గొళ్ళెం తగిలించారు. తలుపులాగేసేసరికి వెనుదిరిగి పోయింది చామంతి. గుండె లయకొట్టె దడదడ. ఏమిటో భయంగా ఉంది ఆమెకి. కాని మెత్తని స్పర్శ! మృదువుగా కౌగిలితో బంధనం. మెల్లిగా నడిపించుకుంటూ వెళ్ళి మంచం మీద కూర్చో పెట్టాడు రవి. ఏవేవో ఇవ్వబోయినా తీసుకోలేదు చామంతి. "పేరు చామంతి అని జడ నిండా చామంతులే అల్లుకో వాలా?" జడ పట్టుకొని హాస్యమాడాడు.

చామంతి మాట్లాడలేదు. వంచిన తల ఎత్తలేదు. రెండు నిమిషాలు మౌనంగా గడిచాయి.

"చామూ! నే నెవరో ఇప్పటికీ గుర్తు పట్టలేదా?"

చామంతి భయంతో బిగదీసుకుపోయి మెల్లగా అంది: "తెలుసు. గులాబీ మా [illegible]."




"అంతేకాదు. ఆ రోజు గుర్తుందా? నీకు ఫారిన్ రిటర్న్‌డ్ సంబంధం! కారులో వచ్చారు నిన్ను చూసుకోవడానికి. కారు డ్రైవరుని ఏ వేసున్నావు? జ్ఞప్తి చేసుకో?"

షాక్ తగిలినట్లుగా చూసిన ఆశ్చర్యంగా కళ్ళెత్తింది చామంతి. బిడియం వదిలి, కొత్త అనేది మరిచి, ఆమె కళ్ళు లోతుగా ఎక్కడెక్కడో గాలిస్తున్నాయి. అతను నవ్వుతూన్నాడు అర్థవంతంగా. "అవునండి, అమ్మాయి గారూ, నేనే!"

చామంతికి ముచ్చెమటలు పోశాయి. ఆ రోజు! ఆ రోజు! ఆమె బుర్రలో రింగులు తిరగసాగాయి.

ఆ రోజు రాఘవయ్యగారి హడావిడి అంతులేదు. 'వచ్చేది ఫారిన్ రిటర్న్‌డ్. పాత పద్ధతులు పనికిరావు. పెళ్ళికూతురిని గంగిరెద్దులా అలంకరించి, పమిట భుజం నిండా తీసుకొచ్చి కూర్చోబెట్టడం కాదు. అమ్మాయ్ చామంతీ! నువ్వే వాళ్ళకి ఎదురు వెళ్ళి రిసీవ్ చేసుకోవాలి. పెళ్ళికూతురుననే మాట మరిచి వాళ్ళతో సరదాగా కలిసిపోవాలి. అతిథి మర్యాదలు బాగా చేయాలి. గుర్తుంచుకో' అన్నారు.

'ఓ. కె.' అంది చామంతి. ఆ రోజు అలాగే ప్రవర్తించింది. తండ్రికి తృప్తి కలిగించింది. చాదస్తపు తల్లి వంటింట్లో ఉండిపోగా, తనే ట్రేలో తీసుకొచ్చి కాఫీ ఫలహారాదులతో మొదలు సర్వమూ తనే సర్వ్ చేసింది. పేరుబడిన గొప్పస్నేహితుల్తో,

**వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిగా కృషి చెయ్యండి.**

మంచి ఐటమ్స్‌తో మహా ఘనంగా విందు ఏర్పాటుచేశారు. ఫలహారాదులు పూర్తి అయ్యాయి. అంతా కబుర్లలో దిగారు. ఫక్కున నవ్వేస్తూ వాళ్ళందరితో చాలా సరదాగా, కలుపుగోలుతనంగా మాట్లాడేస్తోంది చామంతి. ఇంతలో బయటికి వెళ్ళిన వాళ్ళ కారు డ్రైవరు వచ్చాడు.

'ఇంతసేపూ ఎక్కడున్నావోయ్? వెళ్ళు. అమ్మాయి కాఫీ ఫలహారాలిస్తుంది. తీసుకో' అనేసి కబుర్లలో మునిగిపోయారు రాఘవయ్యగారు. చామంతి వెనకే అతడూ నడిచాడు. కిచెన్ రూమ్ దగ్గర ఆగిపోయాడు.

ఏవేవో తీసుకొచ్చి అతనికిస్తూ, 'ఇదిగోనోయ్, తీసుకో' అంది చామంతి.

అతడు అందుకోక అలాగే చూస్తున్నాడు.

'ఏయ్! ఏమి టా పొగరు? తీసుకో మంటే వినవే — వినిపించడం లేదా? కళ్ళు వదిలి మరీ నిలబడిపోయావ్!' కోపంగా చూసింది.

అతడు చిరునవ్వుతో అందుకుంటూ అన్నాడు: 'మీరు చాలా అందంగా ఉన్నా రమ్మాయి గారూ! నవ్వని చామంతి లాగే బహు చక్కగా ఉన్నారు.'

చామంతి చేతులు నడుం మీదికి వెళ్ళాయి. 'అలాగా! పెళ్ళిచేసుకుంటావా?'

అతని మొహం వివర్ణమయింది. 'అలా మాట్లాడకండి' అనేసి ఫలహారాలు సేవించడంలో నిమగ్నమయ్యాడు.

'మాట్లాడితే ఏం? ఆశ కలుగుతుందా? నోరు జాగ్రత్త! కళ్ళూ, ఒళ్ళూ దగ్గరుంచుకో. తెలిసిందా?' హుంకరించి వెళ్ళిపోయింది చామంతి.

అతని ఫలహారం పూర్తయి కాఫీ తీసుకొనే టప్పుడు పక్క గదిలో మాటలు వినిపించగా చెవులు రిక్కించాడు డ్రైవర్.

'ఏమమ్మా! అబ్బాయి నచ్చినట్లేనా? సంబంధం సెటిల్ చెయ్యమంటావా?'

'అబ్బ ఏమిటి, డాడీ, ఈ మాత్రానికి నన్నడగాలా? మీకు తెలియదూ, ఎంత ఫారిన్ రిటర్న్‌డ్" అని మోజుపడినా నల్ల కొర్రుమొద్దులా అత నేం బాగున్నాడు? నాకేం నచ్చలేదు, బాబూ! అతగాడి కంటే వాళ్ళ కారు డ్రైవర్ నయం నన్నడిగితే.'

'ఆసి పిచ్చిముద్దా! మరి ఇంత ఓపిగ్గా వాళ్ళకి మర్యాద చేశావే?'

'మీ పేరు ప్రతిష్ఠలకు భంగం కలగకుండా.' నవ్వింది చామంతి.

'గుడ్ గర్ల్!'

డ్రైవరు కాలరు సవరించుకొని బయటికొచ్చేశాడు.

చామంతి కళ్ళింతింతై చూడసాగింది.

'అవును, చామంతీ! ఆ డ్రైవరుని నేనే. అప్పట్లో బి. ఏ. పాసై నిరుద్యో



గిగా తిరిగే రోజుల్లో, కొన్ని నెలలు తెలిసిన వారి దగ్గరే డ్రైవరుగా పని చేశాను. ఆ తరవాత కొన్ని నెలలకే ఓ స్నేహితుడు దయవల్ల బాంకులో ఉద్యోగం దొరికింది దరిద్రపు స్థితిలో ఏ ఆశాలూ లేవు. ఉజ్జ్వల భవిష్యత్తానికి వారంగా వెలుగుటి మెట్లు ఎక్కేసరికి క్రొంగొత్త ఊహలు! బంగారు కలలు! ఏ ఊహల్లో నీవే మెరుస్తున్నావు, నేను పట్టించుకోలేదు అందని పండువని. గులాబీ నీ గురించి చెప్పినా, నీమీద అభిమానం రవంతా తరగలేదు. ఎప్పటికైనా నా దానివి కాగలవనే ఏదో గట్టి నమ్మకం నాలో! నాకే ఆశ్చర్యం కలిగించేది. ఆ రోజు నిన్ను గుళ్ళో చూసినప్పుడు విస్తుపోయాను. అతి సామాన్యంగా, నిరా

విడిగి . . .

లవర్ ఆఫ్ వీనస్ (ఏలూరు)

డంబరంగా నడిచిపోయే నీవు నీవే కావను కున్నాను. నిన్ను వలచిన హృదయం నమ్మకంగా నీవేనంటూ పలికింది. తెలిసిన వారిని నీ గురించి అడిగాను. మీ తండ్రిగారు గతించడం, పరిస్థితులు తారుమారు కావడం విని స్తంభించి పోయాను. అంతవరకూ నీవు శంకరంగారి పెద్ద కోడలివని నాకు తెలియనే తెలియదు. కాని, నిజానికి నాకు చాలా ఆనందమే అయింది. నింగిని తేలియాడే నిన్ను అందుకోలేని విరాళిలో కొట్టుమిట్టాడే నన్ను దైవం కరుణించి నిన్నే నేలమీదికి దించాడు. నీ కిది శాపమేమోగాని, నా పాలిట వరం. నువ్వు నా ప్రాణం, చామంతీ! నీ కుటుంబ ప్రవర్తన నా విషయంలో గాని, పెళ్ళి విషయంలో నిర్లక్ష్యం గురుస్తేను వెచ్చు కొని కించపడవలసిన పని లేదు. పిరికిని పడ. ఆ స్థానంలో ఎవరున్నా అలాగే ప్రవర్తించ గలరు. జాల్యంలో మరిచిపో! గతాన్ని పీడకలగా విస్మరించు. నిన్ను చామంతి పువ్వులా అరచేతుల్లో ఉంచుకొని అపురూపంగా, అతి సుకుమారంగా చూసు కోగలను. మేడలూ, కార్లూ, పూలతోటలూ లేకపోయినా, జీవితాన్ని ఆనందంగా అనుభవించేందుకు వలసిన ధనమూ, అవ కాశాలూ మన కున్నాయి. నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తాను" అంటూ అతి గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు. ఆమె అలాగే క్రిందికి జారి పాదాల మీద వాలింది. కనుల కద్దుకుంటూ, "నే నెంత అదృష్టవంతురాలిని! దైవాన్నే పతిగా పొందాను" అంది.

లేవదీసి గుండెల కదుముకుంటూ, "నేనూ అదృష్టవంతుణ్ణి" అన్నాడు రవి.

"కాదు. 'సిరి సంపదలతో తులతూగే నన్ను దరిద్రపు స్థితికి దిగ జార్చాడు దైవ'మంటూ తెగ వగసేదాన్ని. కాని, అహంకారలోకంలో మిడిసిపడే నన్ను మమకార లోకంలోకి దింపి, నా కళ్ళు తెరిపించి నన్ను అదృష్టవంతురాలిని చేశా డని ఈ క్షణాన్నే తెలుసుకున్నాను." అనే సరికి కళ్ళు నిండి నీళ్ళు ముత్యాల్లా జాలువారాయి.

కొనగోట తుడుస్తూ, "ఛ! ఈ శుభ సమయంలో కన్నీరా? నవ్వాలి. బంగారు చామంతి అందంగా, ఆనందంగా, సగర్వంగా నవ్వాలి" అన్నాడు రవి.

"కన్నీరు కాదు. పన్నీరు. ఆనంద బాష్పాలివి." నవ్వింది చామంతి. మంచు తడిసిన చామంతిలా, కంటినిండా నీటితో కమనీయంగా నవ్వింది. బంగారు చామంతి నవ్వింది. ముగ్ధ మనోహరంగా, స్నిగ్ధ సుకుమారంగా, కమ్మగా, కడు రమణీయంగా చామంతి నవ్వింది. ★